# సూర్య

మంగళవారం 28 నవంబర్ 2023

పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


## నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం

# పురోగతి సాధించేనా...



**-ఈతరంవారు రైలుకూత వినేనా......**

**-కేంద్రనిధులు 202కోట్లు ... రాష్ట్రనిధులు ప్రశ్నార్థకం...**

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లాతో పాటు ప్రకాశం, గుంటూరు, చిత్తూరు తదితర మెట్ట జిల్లాలకు ఎంతో ప్రయోజకరమని భావిస్తున్న, ఆయా ప్రాంతాల ప్రజలను దశాబ్దాలతరబడి ఊరిస్తున్న నడికుడి-శ్రీకాళహస్తి రైలు మార్గం పురోగతి ఎప్పటికి సాధిస్తుందో, ఈతరం వారు ఈమార్గంలో రైలుకూత వింటారోలేదో అని పలువురు ప్రశ్నిస్తున్నారు. నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం 2021నాటికే పూర్తయ్యేలా ప్రభుత్వాలు నిర్ణయించినా ఈ రైల్వేలైన్ నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగతుండడం, 2020-21 బడ్జెట్‌లో రాష్ట్ర వాటాగా నిధుల కేటాయింపు జరగలేదని ఈ విధంగా అభిప్రాయపడుతున్నారు. కాగా 2021-22 ఆర్థికసంవత్సరంలో మాత్రం కేంద్రప్రభుత్వం ఈరైల్వేలైన్‌కు అత్యంత ఆశాజనకంగా 1501కోట్ల రూపాయలు నిధులు కేటాయించారు. 2022-23 ఆర్థికసంవత్సర కేంద్రబడ్జెట్‌లో 202కోట్ల రూపాయలు కేటాయించారు. అయితే సమవాటాగా రాష్ట్ర ప్రభుత్వం అంతేమొత్తం కేటాయించాల్సి ఉండగా గత బడ్జెట్లు గమనించాక ఈదపా

మిగతా 2వ పేజీ లో...

## టిడ్కో గృహ సముదాయాల రుణ మంజూరు వేగవంతం చేయండి



**- కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.,**

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎ.పి.టిడ్కో (జిం3) గృహాల రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని కమిషనర్ వికాస్ మర్మత్ బ్యాంకు అధికారులను కోరారు. స్థానిక అల్లీపురములోని 365 %ాట్%. మరియు 430 %ాట్%. గృహములకు సంభందించి రుణాల మంజూరు పురోగతిని వివిధ బ్యాంకుల ప్రతినిధులు, హౌసింగ్ విభాగం అధికారులతో కలిసి కార్పొరేషన్ లోని డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో సోమవారం కమీషనర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ

మిగతా 2వ పేజీ లో...




# నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం పురోగతి సాధించేనా...

కూడా బడ్జెట్‌లో నిధులు కేటాయించనందున నిరాశగానే ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల సమయాల్లో మాత్రం ఈ రైల్వేలైన్‌కు అన్ని పార్టీల నాయకులు అనూహ్యాంగా ప్రాధాన్యతా హామీలిస్తుంటారే తప్ప అనంతరం ఆ ధ్యాస ఉండడం లేదని కూడా పలువురు చర్చించుకుంటుంటారు. ఈతరంలో పెద్దవాళ్ళైతే తాము ఈమార్గంలో రైలును చూడబోమని అంటుంటారు. అయితే అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో బడ్జెట్ అనగానే ఈదపా మరింత ప్రాధాన్యత లభిస్తుందేమో అంటూ కొండంత ఆశలు పెట్టుకోవడం, అనంతరం నిరాశచెందడం పరిపాటిగా ఉంది. అనాదిగా నెల్లూరు జిల్లాలో ముగ్గురు ఎంపిలుంటుండడం, ఇతర ప్రాంతాల్లో కూడా నెల్లూరీయులు ఎంపిలుగా, కేంద్రమంత్రిగా ఉండడం, వారు అనేక దపాలుగా హామీలివ్వడం, తమవంతుగా వారు గతంలో ప్రయత్నాలు చేసి ఉండడం తెల్సిందే. 2010నుండి బడ్జెట్‌లో ఆశించిన మేరకు నిధులు కేటాయించనందున ఈరైల్వేలైన్ పనులు నత్తనడకన సాగుతున్నాయని, ప్రకాశం,గుంటూరు జిల్లాల్లో కొంతవరకు వేగంగా పనులు జరుగుతుండగా నెల్లూరు జిల్లాలో భూసేకరణకు నిధులు కేటాయించలేదని, అరాకొరా పనులు మాత్రమే జరుగుతున్నందున రైల్వేలైన్ నిర్మాణం నిరాశాజనకంగా ఉందని పలువురు భావిస్తుండేవారు. మెట్టప్రాంతప్రజల 3దశాబ్దాలకలగా ఉన్న నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రభుత్వాలు నిధులుకేటాయించడం లేదంటూ ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీదర్ తరచూ ఆందోళనలు చేస్తుండడంతోపాటు ఏడాదిన్నర క్రితం ఆమరణనిరాహారదీక్ష కూడా చేపట్టగా అధికారులు తాత్కాలికంగా హామీలిచ్చి విరమింపజేశారు. ఆయన మాత్రం ఈరైల్వేలైన్ పూర్తిచేయాలంటూ తనవంతుగా పోరాటాలు సాగిస్తూనే ఉన్నారు.

**ఆత్మకూరు ఆశలు తీరేదెన్నటికో....**

నడికుడిశ్రీకాళహస్తి రైలు మార్గంపై ఆత్మకూరు ప్రాంతప్రజలు ఎంతో ఆశలు పెటుకున్నారు. మెట్టప్రాంతమైనందున రైలుమార్గంతో అభివృద్ధి జరుగతుందని ఈప్రాంత ప్రజల్లో గంపెడంత ఆశలున్నాయి. నాలుగు జిల్లాల మెట్టప్రాంతప్రజల ఆశావహవ ఈ రైలుమార్గం అంటుంటారు. ఈరైలుమార్గం ప్రతిపాదనలల్లో తొలిదశ 45.5కిలోమీటర్లు పిడుగురాళ్ళ,శావల్యాపురం, రెండోదశగా 41.95కిలోమీటర్లు గుండ్లకమ్మాదర్శి, వెంకటగిరిఆల్తూరుపాడు, 3వదశగా 95.5 కిలోమీటర్లు దర్శికనిగిరి, ఆల్తూరుపాడువెంకటాపురం, 4వదశగా 126.16కిలోమీటర్లు కనిగిరిఓబులాయపల్లివెంకటాపురంలుగా నిర్ణయించి 160వంతెనలు, 28ఆర్‌వోబిలు, 144ఆర్‌యుబిలు, పిడుగురాళ్ళ, శావల్యాపురం, వినుకొండ, గుండ్లకమ్మ, వెంకటగిరి రైల్వేస్టేషన్లతోపాటు నూతనంగా నకిరేకల్లు, రొంపిచర్ల, వినుకొండ, దర్శి, పొదిలి, గౌటువారిపల్లి, కనిగిరి, బలిపల్లి, పామూరు, గోళ్ళవారిపల్లి, వింజమూరు, ఆత్మకూరు, ఓబులాయపల్లి, వెంకటాపురం, ఆదూరుపల్లి, రాపూరు, వెల్లంపల్లి, ఆల్తూరుపాడుల్లో స్టేషన్లు నిర్మించాల్సి ఉంది. గతంలో పనబాక లక్ష్మి కేంద్రమంత్రిగా, ఎంపిలుగా మేకపాటి రాజమోహన్‌రెడ్డి, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి, మాగుంట శ్రీనివాసులురెడ్డి, చింతా మోహన్, గుంటూరు జిల్లాకు చెందిన ఎంపిలు ఈ రైలుమార్గం గురించి పలుదపాలు పార్లమెంటులో చర్చించారు. నిధులు కేటాయించాలని, త్వరితగతిన నడికుడి రైలుమార్గాన్ని పూర్తిచేయాలని కోరారు. తమవంతుగా యత్నించారు. బ్రిటిష్‌హయాంలోనే ఈరైలు మార్గం యోచన రాగా స్వాతంత్ర్యానంతరం తరచూ పాలకులు హామీలివ్వడంతోపాటు అనేక సర్వేలు నిర్వహించారు. గుంటూరు జిల్లా నడికుడినుండి చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి వరకు ఈరైలు మార్గం నిర్మిస్తే మెట్టప్రాంతాలైన కారంపూడి, వినుకొండ, కురిచేడు, దర్శి, పొదిలి, కనిగిరి, పామూరు, వరికుంటపాడు, దుత్తలూరు, వింజమూరు, ఆత్మకూరు, పొదలకూరు, రాపూరు, డక్కిలి, వెంకటగిరి, తదితర ప్రాంతాల మీదుగా రైలుమార్గ నిర్మాణం బహుళప్రయోజనకరమని అందరూ భావిస్తుంటారు. ప్రకృతివైపరీత్యాలసమయంలో ఈ రైలు మార్గంలో రైళ్ళ రాకపోకలకు ఎలాంటి ఆటంకం ఉండబోదని, తిరుపతి,చెన్నైలకు రవాణా సౌకర్యవంతంగా, దూరం తగ్గడం జరుగుతుందని, ఈప్రాంతాల్లోని మిర్చి., వర్జీనియా పొగాకు, నిమ్మ తదితర ఉత్పత్తుల రవాణా సునాయాసంగా ఉంటుందని, తద్వారా గిట్టుబాటు ధరలు లభిస్తాయని అందరూ భావిస్తుంటారు. కానీ ఎన్ని రైల్వేబడ్జెట్లు వచ్చినా ఈరైలు మార్గానికి మోక్షం లభించడం లేదని, గత యుపిఏ ప్రభుత్వం బడ్జెట్‌లో రెండుదపాలు మొండిచేయి చూపిందని పలువురు విమర్శిస్తుండేవారు. కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం 50శాతం వంతున నిధులు వెచ్చించేలా నిర్ణయం కాగా ఆప్రకారం రెండు ప్రభుత్వాలు భూసేకరణకు, నిర్మాణపనులకు నిధులు సమకూర్చనందునే జాప్యం జరుగుతుందని సర్వత్రా భావిస్తున్నారు.

**మెట్టప్రాంతాలకు వరప్రాదం**

నడికుడిశ్రీకాళహస్తి రైలుమార్గం నిర్మించడం మెట్టప్రాంతాలకు వరంగా అందరూ భావిస్తుంటారు. 420కిలోమీటర్ల నిడివిగల ఈ రైలుమార్గం నిర్మిస్తే హైదరాబాదుచెన్నై, తిరుపతిల మధ్య దూరం బాగా తగ్గుతుంది. 1983లో రైల్వేశాఖ ఈరైలుమార్గం గురించి ప్రాధమిక సర్వే జరిపి 180కోట్ల రూపాయల వ్యయఅంచనా వేశారు. ఈ అంచనాలు ఏళ్ళు గడిచాక విపరీతంగా పెరిగి గత ఎన్నికలనాటికి 1314కోట్లకు పెరిగిగి నేడు 2298కోట్లకు చేరుకుంది. ప్రస్థుతమైతే ఇంకా జాప్యం జరిగితే మరింతగా పెరిగిందని చెబుతుంటారు. ఈరైలు మార్గం పూర్తయితే ఈప్రాంతంలో అభివృద్ధి జరుగతుందని, ఇతర ప్రాంతాలవారికి ప్రయాణభారం తగ్గుతుందని, ఈప్రాంత వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సౌకర్యం పెరుగుతుందని, ధరలు ఆశాజనకంగా ఉంటాయని భావిస్తుంటారు. కానీ గత కేంద్రబడ్జెట్‌లో, ఈదపా రాష్ట్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపు నిరాశ మిగల్చగా గత ఏడాది కేంద్రబడ్జెట్‌లో 1501కోట్ల రూపాయలు కేటాయించారు.. కానీ రాష్ట్రప్రభుత్వం నిధులు కేటాయించనందున పురోగతి సాదించే పరిస్థితి లేదని అభిప్రాయపడుతున్నారు. ఈఏడాది కేంద్రప్రభుత్వం 202కోట్లు కేటాయించారు. నెల్లూరు జిల్లాలో అన్ని సర్వేలు గత ప్రభుత్వ హయాంలో వేగవంతంగా నిర్వహించి అన్నీ సిద్ధం చేయగా నిధులులేనందున భూసేకరణ జరగలేదని భావిస్తున్నారు. ఇప్పటికైనా నెల్లూరు,గుంటూరు,ప్రకాశం,చిత్తూరు జిల్లాల ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి నడికుడి రైలుమార్గం ఏర్పాటుకు తగినంతగా నిధులు రాబట్టి వేగవంతంగా పనులు పూర్తిచేయించి ఈ ప్రాంతాల ప్రజలకు రైలుయోగం కల్పించాలని సర్వత్రా కోరుతున్నారు. ఈ రైలుమార్గంపై అందరూ ఎంతో ఆశలు పెటుకున్నారు. మరి రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంకేటాయించినంత నిధులు కేటాయించి రైలుమార్గం పూర్తయ్యేందుకు చర్యలు తీసుకోవాలని, మెట్టప్రాంతాల ప్రజల కలసాకారం చేయాలని సర్వత్రా కోరుతున్నారు.

## టిడ్కో గృహ సముదాయాల రుణ మంజూరు వేగవంతం చేయండి

డిసెంబరులోగా 8 వ తారీఖు లోగా పెండింగులో ఉన్న హౌసింగ్ రుణాలను అన్నీ మంజూరు చేయించి లబ్ధిదారులకు అందచే యాలని బ్యాంకు అధికారులకు సూచించారు.గృహాలు తీసుకునేందుకు అయిష్టత చూపిన లబ్ధిదారుల స్థానములో క్రొత్త వారిని ఎంపిక చేయాలని సిబ్బందిని ఆదేశించినారు. మరియు నోటీస్ లు జారీ చేసిన పిదప స్పందించని లబ్ధిదారులను అనర్హులుగా పరిగణించి, అర్హులైన క్రొత్త లబ్ధిదారులకు అవకాశం కల్పించాలని అందు నిమిత్తం తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు. టిడ్కో గృహాల్లో అన్ని మౌలిక వసతులను కల్పించి, లబ్ధిదారులకు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. టిడ్కో గృహ సముదాయాలకు అవసరమైన రోడ్లు, మంచినీరు, విద్యుత్, డ్రైను కాలువలు, వీధి దీపాలు, పచ్చదనం, రవాణా సౌకర్యాలు, ఇండ్లకు విద్యుత్ కనెక్షన్లు, ఇంటిలోపల వైరింగ్ లు, ట్రాన్స్ఫార్మర్స్, మురుగు నీటి శుద్ధి కేంద్రానికి డ్రైను నీటి పైపులైన్ అనుసంధానం తదితర మౌలిక సదుపాయాలను త్వరితగతిన కల్పించాలని సూచించారు.కార్యక్రమంలో టిడ్కో ఎస్.ఈ. జాన్ సైమన్ రావు, మెప్మా పి డీ. రవీంద్ర, ఎల్.డి.ఎమ్ ప్రసాద్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఏ.పి.జీ.బి, యూకో, ఎస్.బి.ఐ, కెనరా, యూనియన్ బ్యాంకుల మేనేజర్లు, మెప్మా సి. యమ్. యమ్ లు, నగరపాలక సంస్థ హౌసింగ్ విభాగము అధికారులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాలేపాటి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా కొత్త శివాలయంలో కావలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మలేపాటి సుబ్బానాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్, బాబు ,18 వ వార్డు ఇంచార్జ్ యానం హరి, 31 వ వార్డు ఇన్చార్జి మంచాల ప్రసాద్ పార్టీ నాయకులు మార్పుడి గోపి అంబటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానికి స్వాగతం పలికిన ప్రజా ప్రతినిధులు



**గూడూరు, మేజర్‌న్యూస్** భారత ప్రధాని నరేంద్ర మోడీ తిరుపతి పర్యటన సందర్భంగా గూడూరు నుంచి పలువురు ప్రజా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. కలియుగ దైవం తిరుమలలో వెలసి ఉన్న వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక శాసనమండలి విప్ మేరిగ మురళీధర్ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో కలసి ప్రధాని నరేంద్ర మోడీకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీతో పాటు సీఎం జగన్మోహన్ రెడ్డి సైతం స్థానిక సంస్థల విప్ మేరిగ మురళిధర్‌ని ఆప్యాయంగా పలకరించారు. వీరితోపాటు ఎంఎల్‌ఏ వెలగపల్లి వరప్రసాద్‌రావు. ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్‌చక్రవర్తి ప్రధానిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# దాంపత్య జీవితం సక్రమంగా ఉంటే ప్రపంచమంతా శాంతియుతం

**వింజమూరు మేజర్ న్యూస్** ప్రతి కుటుంబంలో దాంపత్య జీవితం ప్రేమపూర్వకంగా, స్నేహంగా ఉన్నట్లయితే ప్రపంచమంతా శాంతియుతంగా ఉంటుందని శ్రీ సత్య సాయి ధ్యానమండలి వ్యవస్థాపకులు బిక్షమయ్య గురూజీ అన్నారు .రెండు రోజుల ఉచిత అంతర్ముఖ యోగ శిక్షణ లో భాగంగా రెండవ రోజు వింజమూరు లోని శ్రీ వేదవ్యాస వశిష్ట పిరమిడ్ ధ్యాన మహా శక్తి క్షేత్రం నందు జరిగిన వర్క్ షాప్ లో భాగంగా ముగింపు రోజు మహిళా శక్తి ,మహిళా సంకల్పం, సమాజంలో కుటుంబంలో మహిళ యొక్క పాత్ర గూర్చి అద్భుతంగా వివరించి ,మహిళ యొక్క ప్రభావం సమాజం మీద, కుటుంబం మీద ఎలా ఉంటుందో చాలా చక్కగా విశ్లేషణాత్మకంగా ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. దంపతులిద్దరూ కలిసి ఒకరికొకరు నమస్కారం చేసుకుని ,క్షమాపణలు కోరి ధన్యవాదములు చెప్పే కార్యక్రమం అందర్నీ ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో మాతాజీ యొక్క జీవిత విశేషాలు వివరిస్తూ ,మహిళ తలుచుకుంటే ఎలా మార్పు జరుగుతుందో మహిళా గుణాలు ప్రేమ,సహనము, మైత్రీ ,అంగీకరించే తత్వం , క్షమాగుణము కృతజ్ఞత ఎప్పుడూ ఉండాలంటే ధ్యానం చక్కగాఉపయోగపడుతుందని ధ్యానం ద్వారా చిత్తశుద్ధి జరుగుతుందని ,మంచి జ్ఞానం అలబడుతుందని అద్భుతమైన శిక్షణను ఇచ్చారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికంగా ఎదిగేందుకు ధ్యానం అద్భుతంగాఉపయోగపడుతుందన్నారు. అందరూ ఆనందంగా, సంగీతానికి అనుగుణంగా నృత్యం చేశారు. ఈ



కార్యక్రమానికి హాజరైన ధ్యానులందరికీ చక్కటి ధ్యాన ప్రసాదం విజయలక్ష్మి వివేకానంద- స్వప్రజ దంపతులు, హజరత్ -దొరసాని దంపతులు ,కలిగిరి నుంచి శివ ,నారాయణ రెడ్డి గార్లు వితరణ గావించారు. గురువుగారిని చక్కటి శాలువాతో సత్కరించారు. హాజరైన ధ్యానులందరూ ఆనందంగా, ఉత్సాహంగా పాల్గొని చక్కటి అనుభూతి చెందారు .ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి, ఆచారి ,రమేష్, మహేశ్వర, చిన్న, విద్యుల్లత,హేమలత ,సుప్రజ రాజేశ్వరి ,ప్రమీల, ఉమా, స్వరాజ్యం ఇంకా 150 మంది ధ్యానులు పాల్గొన్నారు.

# ఏపీ గ్రామ సర్వేల సంఘం కోఆర్డినేటర్ గా బీద లక్ష్మానంద.



**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజకవర్గం బోగోలు మండలం తాళ్లూరు గ్రామానికి చెందిన రక్తదాన చైతన్యకర్త, స్వచ్ఛంద రక్త దానము మరియు లైవ్ బ్లడ్ వరల్డ్ సంస్థ బోగోలు మండలం బిట్రగుంట గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్వేయర్ గా పనిచేస్తున్న బీద లక్ష్మానంద ను విజయవాడలో ఏపీఎన్జీ హెూమ్ లో జరిగిన ఎన్నికల్లో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బూరాడ మధుబాబు ఆధ్వర్యంలో స్టేట్ సమావేశంలో జిల్లా కోఆర్డినేటర్ గా బీద లక్ష్మానంద్ ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా జిల్లా సర్వేయర్ల కోఆర్డినేటర్ బీద లక్ష్మణ్ మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పనిచేయుచున్న ప్రతి గ్రామ సర్వేయర్లకు ఆంధ్రప్రదేశ్ గ్రామ సర్వేయర్ల సంఘం అండగా ఉంటుందని మరియు వారి సమస్యలను సంబంధిత, పై అధికారులకు తెలిపి వాటిని సమస్యల పరిష్కారం కోసం తను వంతుగా కృషి చేస్తానని, పరిష్కారం మార్గం చూపే విధంగా తోడ్పాటు అందిస్తానని తెలిపారు.

## రోటరీ వెస్ట్‌చే ఫల సరుకుల పంపిణీ



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్** రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగుల భరోసా పథకంలో భాగంగా దివ్యాంగులైన పేదవారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. సోమవారం ఉదయం డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్‌లో రోటేరియన్ చల్లా .రాంకుమార్ దాతృత్వంతో నిర్వహించారు. ఈ ందర్భంగా క్లబ్ అధ్యక్షులు సనత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులైన పేదవారికి దాతల సహకారంతో నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. రోటరీ వెస్ట్ క్లబ్ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో వైజెపి లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఎస్ఎల్ఎన్ స్వామి, వాసు గౌడ్, ధనంజయ రెడ్డి, సుబ్రహ్మణ్యం, నాసిన నాగులు, బలరాం రెడ్డి పాల్గొన్నారు.

## గురప్ప స్వామికి ప్రత్యేక పూజలు



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని నడుమూరు నందు వేంచేసి ఉన్న శ్రీ గురప్ప స్వామి అంకాలమ్మ నాగవరపమ్మ దేవేరులకు కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు గురువారెడ్డి ఆధ్వర్యంలో ఉదయాన్నే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజా కార్యక్రమాలను జరిపించి ప్రత్యేకంగా సర్వాంగ సుందరంగా స్వామివారిని దేవేరులను అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరి స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించి ఆయన కరుణాకటాక్షాలకు పాత్రులయ్యారు

# స్పందన లో జనసేన నాయకులు



## ప్రమాద అంచున బతుకుతున్న పెన్న నదీ తీర ప్రాంత వాసులను కాపాడండి

**నెల్లూరు సిటీ మేజర్ న్యూస్** ఈద్గామిట్ట వద్ద దశాబ్దాలుగా నది ఒడ్డున ప్రమాదకరమైన జీవితం జీవిస్తున్న ప్రజలకు హౌస్ ఫర్ ఆల్ కింద ఇల్లు ఇవ్వండి అంటూ సబ్ కలెక్టర్ గారికి స్పందనలో వినతిపత్రం అందజేసిన జనసేన నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ పాములు మాతో గుడిసెల్లో కాపురం చేస్తుంటాయి మూడు పూటలా పలకరించి పోతాయన్న అంటూ బాధపడిన నా సోదరి బాధ వినండి దశాబ్దాలుగా వరదలు వస్తే పెట్టే బేడా సర్దుకుని పోయి మరలా వచ్చి అక్కడే బతకాల్సిన వారి జీవన ప్రమాణాలు మార్చండి.

పెన్నా నది ఒడ్డున నివసించే పేదలకు వరదలు వచ్చినప్పుడు ప్రాణాలకు ఇప్పటి చేతిలో పెట్టుకొని పరిగెత్తాల్సిన పరిస్థితి ఉంది హౌస్ ఫర్ ఆల్ కింద ఇస్తున్న ఇళ్లలో మొదటగా వీళ్ళకి ఇవ్వవలసిన అవసరత ఉంది. పలుసార్లు అప్లై చేసినా 200 మంది దాకా అప్లై చేస్తే దానిలో ఒక అయిదారు మందికి తప్ప ఇచ్చిన దాఖలాలు లేవు ముఖ్యంగా పూరిగుడుసుల్లో నివసిస్తున్న వారు ఎండకి ఎండి వానకు తడిసి ఇబ్బందులు పడుతున్నారు. నదీ ప్రాంతాల నుంచి నాగుపాములు వచ్చి పిల్లలతో సావాసం చేస్తున్నాయి

దుర్భరంగా జీవిస్తున్న వీరికి భద్రత కల్పించాల్సిన మన నాయకులకు ఉంది ఈ నిరుపేదలు ఓటు హక్కు కలిగి ఉన్నప్పుడు వీరందరికీ నివాస ఇల్లు ఎందుకు ఇవ్వరు గత ప్రభుత్వాలు కట్టి ఉన్నప్పుడు ఇళ్ళు ఇంకా ఎవరికీ ఇచ్చినట్లు లేవు ఈసారి ప్రజా ప్రభుత్వానికి అవకాశం వలసిందిగా ప్రజలందరినీ పిలుపునిస్తున్నాం జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాష్ట్ర పీఏసీ నెంబర్ మనోహర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు వేములపాటి అజయ్ నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాట అయిన తర్వాత వీరందరికీ ఇళ్ళు ఇప్పింస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు జనసేన సీనియర్ నాయకులు ఏటూరి రవి,జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్,షాజహన్,శరవణ,మౌనేష్, హేమచంద్ర యాదవ్, కేశవ, శరవణ,బన్నీ, ఖలీల్, వర, ఇషాఖ్, పాల్గొన్నారు

# ఆడుదాం ఆంధ్ర క్రీడలు విజయవంతం చేయండి.



**బోగోలు మేజర్ న్యూస్:**–ఆడుదాం ఆంధ్ర క్రీడలు విజయవంతం చేయండి ఆటల మండల ప్రత్యేక అధికారి పరిమళ ఈరోజు స్థానిక బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఆడుదాం ఆంధ్ర క్రీడలకు సంబంధించి మండల ప్రత్యేక అధికారి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పరిమళ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సోమవారం నుంచి రిజిస్ట్రేషన్లు సచివాలయ పరిధిలో ప్రారంభం అయ్యాయని అందరు కూడా రిజిస్ట్రేషన్ చేసుకుని క్రీడలలో పాల్గొనవలసిందిగా అందరిని కోరారు.ప్రతి క్రీడల్లోనూ సచివాలయ పరిధిలో ఐదు గేములు ఉంటాయని ప్రతి క్రీడలకు సంబంధించి నాలుగు టీములు ఉండాలని కనీసం రిజిస్ట్రేషన్ చేసుకొని అనగా ప్రతి సచివాలయం పరిధిలో 5 క్రీడల సంబంధించి 20 టీములు ఉండాలని కోరినారు మరియు విశ్వనాథరావుపేట పంచాయతీ పరిధిలో రిజిస్ట్రేషన్ జరిగిన తీరును పరిశీలించి అక్కడ స్వయంగా కొంతమంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ కూడా చేయించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట సుబ్బారావు మండల విద్యాశాఖ అధికారి నరసింహారావు పంచాయతీ కార్యదర్శులు పాఠశాలల పిడిఎస్ పాల్గొన్నారు.

# అంతర కళాశాలల పోటీలకు విద్యార్థుల ఎంపిక



**ఉదయగిరి మేజర్ న్యూస్** స్థానిక మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాల నుంచి విశ్వవిద్యాలయ స్థాయిలో బాపట్ల జరిగే వివిధ రకాల ఆటల పోటీలకు 22 మందిని ఎంపిక చేసి పంపిస్తున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ టి గోపికృష్ణ సోమవారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాల స్థాయిలో సోమ మంగళవారాల్లో బాపట్ల కళాశాలలో జరిగే క్రీడలు సాంస్కృతిగా సాహిత్య పోటీలకు కళాశాల నుంచి 22 మంది బాలుర బృందాన్ని ఎంపిక చేసి పంపడం జరిగిందన్నారు అనంతరం విద్యార్థులకు క్రీడా దుస్తులు షూ క్యాప్ లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు కేఎస్ఆర్ పాల్ అనిల్ కుమార్ కిషన్ తేజ్ బాలచందర్ తదితరులు పాల్గొన్నారు

## పరమేశ్వరునికి మహా భస్మాభిషేకం

**ఉదయగిరి మేజర్ న్యూస్** మండల పరిధిలోని గండిపాలెం సిద్దేశ్వరాలయ ఆవరణలో వెలిసి ఉన్న పరమేశ్వరునికి కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం మహా భస్మాభిషేక మహెూత్సవాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు పరమేశ్వరునికి 21 కేజీల బస్మంతో ప్రత్యేకంగా అభిషేకం పూజలు అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు అలాగే మండలం పరిధిలోని సున్నం వారి చింతల అప్ప సముద్రం ఆర్లపర్డియా ఎర్రబెల్లి గడ్డ లింగాల దొన అయ్యవారిపల్లి గ్రామాలతో పాటు పట్టణంలోని పార్వతీ పరమేశ్వరాలయానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి స్వామి వాళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామి వారికి అభిషేకాలు పూజలు చేపట్టే భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు



## ఆత్మకూరులో తీరుమారిన స్పందన

# అర్జీదారుల్లో ఆనందం




**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు రెవిన్యూడివిజన్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమ తీరు మారింది... ప్రజలిచ్చే అర్జీల్లోని సమస్యల పరిష్కారదిశగా ప్రత్యేక దృష్టి..... నూతన ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన మధులత వినూత్న శైలి..... అర్జీదారుల్లో కన్పిస్తున్న ఆనందం.....సంతృప్తి......సమస్యలు పరిష్కారం కాగలవన్న విశ్వాసం...... ఆత్మకూరులో 37రోజుల క్రితం ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన కె.మధులత తొలిపోస్టింగ్ కాగా ఆమె విధులపట్ల అత్యంత అంకితభావం, చిత్తశుద్ధి, ప్రజలకు మెరుగైన సేవలందించాలన్న ఆకాంక్ష, రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలన్న సంకల్పం మెండుగా కన్పిస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. తమ తమ సాధారణ విధులను శ్రద్ధతో నిర్వహిస్తుండడంతోపాటు ప్రత్యేకంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న స్పందన కార్యక్రమాన్ని లక్ష్యం మేరకు నిర్వహించాలని, ఈకార్యక్రమానికి సార్ధకత చేకూరాలని, పట్టుదలగా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలన్న ధృఢ సంకల్పంతో ఆమె వ్యవహరిస్తున్నారు. గతంలో స్పందన కార్యక్రమం అంటే కేవలం ఆర్డీవోలే నిర్వహించడం, ఇతర శాఖల అధికారులెవ్వరూ హాజరుకానిపరిస్థితి, మొక్కుబడిగా అర్జీలు స్వీకరించడం, ఆ అర్జీలను సంబంధిత అధికారులకు పంపామని చెబుతుండడం, కొన్ని అక్కడకు చేరకపోవడం, చేరినా పట్టించుకొనకపోవడం పరిపాటిగా ఉండేది. కానీ నూతన ఆర్డీవో మధులత సోమవారం స్పందన కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులను రప్పించడం, అర్జీలు స్వీకరించడంతోపాటు అర్జీదారులనడిగి సమస్య వివరాలు సేకరించడం, ప్రశ్నలద్వారా వాస్తవపరిస్థితిని సేకరించేందుకు యత్నించడం, అప్పటికప్పుడే నేరుగా సంబంధిత మండల రెవిన్యూఅధికారులు,ఇతర శాఖల అధికారులకు ఫోన్‌చేసి చర్చించడం, తగు చర్యలకు ఆదేశాలివ్వడం సాగుతోంది. సమస్యలను అధికారులు నిశితంగా పరిశీలించాలని, సమగ్ర విచారణ జరపాలని, తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశిస్తుండడం వినూత్నతరహాలో ఉందని, సమస్యలు పరిష్కామయ్యే పరిస్థితి కన్పిస్తుందని అర్జీదారులు ఆనందంగా చెబుతుండగా స్పందన కార్యక్రమానికి సార్ధకతచేకూరేలా ఉందని వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు. సోమవారం ఆర్డీవో మధులత స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పందన అర్జీలకు చట్టబద్ధత ఉంటుందని, ప్రత్యేకంగా నమోదు చేసుకుంటామని, రికార్డుల ఆధారంగా, అర్హతల ఆధారంగా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతాక్రమంలో చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రధానంగా రెవిన్యూ సమస్యలను రికార్డుల ఆధారంగా, అనుభవం ఆధారంగా పరిష్కరిస్తామని, వివాదాస్పదంగా ఉన్న సమస్యలను ఇరువర్గాల నోటీసులిచ్చి రప్పించి విచారించి తగు చర్యలు తీసుకుంటామని మధులత పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీవోకార్యాలయ పాలనాధికారిణి ఎం.సుభద్ర, వివిధ శాఖల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు శివాలయంలో భక్తశ్రద్ధలతో కార్తీకపున్నమి వేడుకలు





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వరాలయంలో సోమవారం కార్తీకపౌర్ణమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం, సోమవారంలలో పౌర్ణమి కావడంతో రెండు రోజుల్లోనూ వేడుకలను నిర్వహించారు. అత్యంత పవిత్రమైన కార్తీక మాసం ఆరంభంనుండే శివాలయంలో ప్రధానఅర్చకులు బ్రహ్మశ్రీ మేళ్ళచెరువు శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో ప్రతినిత్యం ప్రత్యేక పూజలు, దీపాలు వెలిగించడం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం కూడా ఆలయంలో శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో శ్రీకాశీవిశ్వేశ్వరస్వామికి, అన్నపూర్ణాదేవి అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరణగావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దంపతులచే వ్రతాలు చేయించారు. ఆలయ ప్రాంగణంలో హోమం నిర్వహించారు. మహిళలు శివలింగాకారంలో దీపాలు వెలిగించారు. భక్తుల శివనామస్మరణతో ఆలయం మార్మోగింది. ఈ కార్తీక పౌర్ణమి కార్యక్రమంలో ఆలయ అర్చకులు సంతోష్‌కుమార్‌స్వామి, మేళ్ళచెరువు కుటుంబసభ్యులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ఆక్రమణలకు అడ్డేలేదు -అధికారుల చర్యలు లేవు



### -ఆర్డీవోకు సిపిఎం నేతల వినతిపత్రం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఆక్రమణలకు ఆడ్డేలేదని, అధికారులు పట్టించుకోవడం లేదని, ఎక్కడ ప్రభుత్వ స్థలం కన్పించినా ఆక్రమిస్తున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు పేర్కొన్నారు. సోమవారం ఆత్మఊరు-నెల్లూరుపాళెం మార్గంలోని ప్రభుత్వ జిల్లా వైద్యశాల ముంగిట ఖాళీ స్థలం ఉండగా కొందరు ఓ ప్రజాప్రతినిధి సహకారంతో ఆక్రమించుకునేందుకుగాను రాత్రికిరాత్రే మట్టితోలి చదును చేశారన్న సమాచారంతో డేవిడ్‌రాజు ఆధ్వర్యంలో ఆస్థలాన్ని పరిశీలించారు. అనంతరం వారంతా రెవిన్యూడివిజన్ కార్యాలయానికివెళ్ళి అక్కడ ఆర్డీవో కె.మధులతకు ఒక వినతిపత్రం అందజేసి ఆక్రమణల గురించి వివరించారు. మున్సిపల్ పరిధిలోని పలుప్రాంతాల్లో ప్రభుత్వ భూములను పలువురు ప్రవేటు వ్యక్తులు ఆక్రమించుకొని స్వతం చేసుకుంటున్నారని, ఈవిషయమై సమగ్రంగా విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలను తొలగించాలని డేవిడ్‌రాజు తదితరులు ఆర్డీవోను కోరారు. తాజాగా ప్రభుత్వ వైద్యశాల ముందుభాగాన దాదాపు 20అంకణాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకునే యత్నం చేశారని వారు వివరించారు. రెవిన్యూ, ఆర్‌అండ్‌బి, మున్సిపల్ అధికారులు స్పందించలేదని వారు పేర్కొన్నారు. విలువైన ప్రభుత్వ స్థలాలను కొందరు ఆక్రమించుకొంటుండగా అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం లేదని వారు పేర్కొన్నారు. ఈ ఆక్రమణల విషయమై తగు చర్యలు తీసుకోవాలని వారు ఆర్డీవోను కోరారు. రోడ్డుపోరంబోకులు, కాలువపోరంబోకు, తిప్పపోరంబోకు తదితర స్థలాలను యధేచ్ఛగా పలువురు ఆక్రమించుకున్నారని, ఇంకా ఆక్రమణలకు పొంచి ఉన్నారని, ఆక్రమణదారులు ఆస్థలాలను లక్షలాదిరూపాయలకు విక్రయించుకుంటున్నారని పేర్కొన్నారు. రాత్రికిరాత్రే కబ్జాకుగురైన స్థలాన్ని తాము పరిశీలించామని కూడా వారు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కొందరు ఆక్రమణదారులకు సహకరిస్తున్నారని వారు ఆరోపించారు. స్థలాలను ఆక్రమించుకొని భవంతులు నిర్మించుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆర్డీవోకు వివరించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ షేక్ సంధాని, ఐద్వా నాయకురాలు గుల్జార్‌బేగమ్, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎం.నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### అనారోగ్యబాధిత కుటుంబానికి ఎమ్మెల్యే "నల్లపురెడ్డి"

### 50వేల ఆర్థికసాయం

### -పంపిణీ చేసిన ఎంపిపి "కేతా"



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం బట్టేపాడులో అనారోగ్యంతో మంచంపట్టిన ఓ మహిళ కుటుంబానికి కోవూరు శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి 50వేల రూపాయల ఆర్థిక సాయం సమకూర్చగా సోమవారం స్థానిక మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి ఆ కుటుంబానికి అందజేశారు. బట్టేపాడుకు చెందిన కట్టాపెంచలయ్య-పద్మ దంపతులు మూడేళ్ళక్రితం చేజర్ల మండలం బోడిపాడులో ఓ వివాహకార్యక్రమానికి మోటర్‌సైకిల్‌పై వెళుతూ ప్రమాదంకు గురయ్యారు. ఈప్రమాదంలో పద్మ తలకు బలమైన గాయంకాగా నెల్లూరు కిమ్స్ హాస్పిటల్‌లో ఆపరేషన్ చేశారు. మరో ఐదునెలలకు మెడికేర్ హాస్పిటల్‌లో ఆపరేషన్ చేశారు. అయినా ఆమె పూర్తిగా కోలుకోలేక మంచానికే పరిమితం కాగా నిరుపేదలు కావడంతో ముగ్గురు బిడ్డలతో జీవనం గగనంగా మారింది. ఈ విషయం మీడియా ద్వారా తెలుసుకున్న కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి స్పందించి 50వేల రూపాయల ఆర్థికసాయం ప్రకటించి తన ప్రతినిధి ద్వారా పంపారు. ఆనగదును ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతావేణుగోపాల్‌రెడ్డి పద్మ కుటుంబానికి అందజేశారు. బట్టేపాడులోని ఆమె స్వగృహానికి వెళ్ళిన వేణుగోపాల్‌రెడ్డి వారిపరిస్థితి దయనీయంగా ఉందని, స్పందించిన నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తన తండ్రి నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి ట్రస్ట్ ద్వారా 50వేల ఆర్థిక సాయమందించడం అభినందనీయం అంటూ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్థికసాయమందించి నల్లపురెడ్డికి పద్మ కుటుంబసభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బట్టేపాడు సర్పంచ్ చెరుకూరు చినచెంచయ్య, బట్టేపాడు సొసైటి అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### . తహశిల్దారు కార్యాలయంలో స్పందన కార్యక్రమం



ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఆత్మకూరు మండల రెవిన్యూ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. డిప్యుటి తహశిల్దారు రాజేష్ ఈకార్యక్రమం నిర్వహించి ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీలను సంబంధిత అధికారులకు పంపుతామని, అందులోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, చర్యల గురించి సంబంధిత అర్జీదారులకు తెలియజేస్తామని రాజేష్ పేర్కొన్నారు. స్పందన కార్యక్రమంలో ఇచ్చే అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండలపరిషత్ పాలనాధికారి కె.శ్రీనివాసరావు, ఆర్‌అండ్‌బి ప్రతినిధి శ్రీనివాసమూర్తి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.నాగేశ్వరి, పలువురు అధికారులు, విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## యువగళంకు మద్దతుగా పాదయాత్రలో పాల్గొన్న తెదేపా చిట్టమూరు అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు.



**చిట్టమూరు మేజర్ న్యూస్** జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు వ్యతిరేకంగా,ప్రజా చైతన్యమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ బాబు పునః ప్రారంభించిన యువగళం పాదయాత్రకు మద్దతుగా ఆ పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపతి కిషోర్ నాయుడు పాల్గొన్నామన్నారు.సోమవారం కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం పరిధిలో ప్రారంభించిన యువగళం పాదయాత్రకు సంఘీభావం ప్రకటించి,లోకేష్ తో కలిసి నడిచారు.వైకాపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలలో జోష్ నింపుతున్న యువగళం పాదయాత్ర మరింత చైతన్యవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. యువగళానికి అనూహ్య ప్రజాస్పందన వస్తోందన్న కిషోర్ నాయుడు 2024 ఎన్నికల్లో తెదేపా విజయం ఖాయమన్నారు.యువగళం పాదయాత్రకు మద్దతుగా ఆయనతో పాటు అరవపాలెం సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, మారంరెడ్డి జనార్దన్ రెడ్డిలు పాల్గొన్నారు.

## హెల్త్ క్లినిక్ సెంటర్ ను ప్రారంభించిన కల్లూరి



**ఉదయగిరి మేజర్ న్యూస్**మండలం పరిధిలోని శ కునాలపల్లి సచివాలయ ఆవరణలో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లీనింగ్ సెంటర్ను సోమవారం సర్పంచ్ కల్లూరు వెంకటేశ్వర రెడ్డి ప్రారంభించారు భవనం అందుబాటులోకి వచ్చింది దని వైద్య ఆరోగ్య సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారుఈ కార్యక్రమం లో కల్లూరు కృష్ణారెడ్డి వెంకటసుబ్బారెడ్డి అక్కి వెంకటరెడ్డి శ్రీనివాసులు నరసయ్య సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### ఊనుగుంటపాలెం శివాలయంలో కార్తీకమాస పూజలు



**కోట మేజర్ న్యూస్**మండల పరిధిలోని ఊనుగుంటపాలెం గ్రామంలో వెలసియున్న శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి సమేత సుందరేశ్వర స్వామి సన్నిధిలో సోమవారం కార్తీక మాస పూజలు నిర్వహించారు. కార్తీక మాస సందర్భంగా శివాలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు ,అలంకారంతో, పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు వచ్చి దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు అరిసి నరేష్ శర్మ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

యువగళంకు మద్దతుగా పాదయాత్రలో పాల్గొన్న తెదేపా చిట్టమూరు అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు.



చిట్టమూరు మేజర్ న్యూస్ జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు వ్యతిరేకంగా,ప్రజా చైతన్యమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ బాబు పునః ప్రారంభించిన యువగళం పాదయాత్రకు మద్దతుగా ఆ పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపతి కిషోర్ నాయుడు పాల్గొన్నామన్నారు.సోమవారం కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం పరిధిలో ప్రారంభించిన యువగళం పాదయాత్రకు సంఘీభావం ప్రకటించి,లోకేష్ తో కలిసి నడిచారు.వైకాపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలలో జోష్ నింపుతున్న యువగళం పాదయాత్ర మరింత చైతన్యవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. యువగళానికి అనూహ్య ప్రజాస్పందన వస్తోందన్న కిషోర్ నాయుడు 2024 ఎన్నికల్లో తెదేపా విజయం ఖాయమన్నారు.యువగళం పాదయాత్రకు మద్దతుగా ఆయనతో పాటు అరవపాలెం సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, మారంరెడ్డి జనార్దన్ రెడ్డిలు పాల్గొన్నారు.

## పెయ్య దూడల ఉత్పత్తిని పెంచండి.




**పశువర్ధన శాఖ జాయింట్ డైరెక్టర్.బి.మహేశ్వరుడు...**

**సంగం.మేజర్ న్యూస్.**సంగం మండలం తరుణవాయి ఆర్ బి కే లో నిర్వహించిన పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ బి మహేశ్వరుడు సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు పెయ్య దూడలఉత్పత్తి పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రైతులకు మందులను పంపిణీ చేశారు.అనంతరం యానిమల్ హస్బండరీ అసిస్టెంట్లకు కృత్రిమ గర్భధారణకు సంబంధించి ఏ ఐ క్యాన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పెయ్య దూడలను ఉత్పత్తి చేయడం వల్ల పాల ఉత్పత్తిని పెంచుకొని అధిక లాభం పొందవచ్చని తెలిపారు.జిల్లాలో పాల ఉత్పత్తి పెంచేందుకు రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెలలో 14 లక్షల గొర్రెలకు టీకాలు టీకాలు వేయనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో రెండు పశు ఆరోగ్య సంచార వాహనాల ద్వారా అనేక సేవలందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఏ ఈవో సోమయ్య, ఏడి జయ చంద్ర ,డాక్టర్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అర్చకులు, పురోహితులకు స్వయంపాకం వితరణ.

**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డి పాలెం లోని శ్రీ పట్టాభిరామాలయంలో శ్రీ సీతారామధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆరుగురు అర్చకులు, పురోహితులకు 20 వేల రూపాయల విలువచేసే ఫలసరుకులు,కూరగాయలు, తులసీదళ సహిత సంభావన, స్వయంపాక వితరణం వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి ,సంస్థ ప్రతినిధి దీవి తేజోవతి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కొడవలూరు దామోదరరెడ్డి మాట్లాడుతూ అర్చకులు, పురోహితులు అత్యల్ప ఆదాయాలతో జీవనాన్ని కొనసాగిస్తూ ఉన్నారని వారికి మేలు చేయాలని సదుద్దేశంతో సంస్థ తరపున కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని రామిరెడ్డి వేంకటరామిరెడ్డి, హైమావతమ్మ దంపతుల దాతృత్వంతో 20వేల రూపాయల విలువ చేసే ఫలసరుకులు,కూరగాయలు, తులసీదళ సహిత సంభావనను అందజేసినట్లు తెలియజేశారు. సంస్థ ప్రతినిధి దీవి తేజోవతి దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో డాక్టర్ దీవి మురళీకృష్ణ, శ్రీనివాసులు



రెడ్డి, అరసి నరేష్ శర్మ, కోన సాయిబాబు, అవధానం మురళీకృష్ణ, సరస్వతి ,సాయి లోకేష్ ,కారంపూడి శ్రీనివాసులు శర్మ, భట్టారం విష్ణువర్ధన్,జనమంచి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డక్కిలి మండలం ఎగువ మర్లగుంట గ్రామంలో కొండచిలువ అలజడి

**డక్కిలి మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా డక్కిలి మండలం ఎగువ మార్లగుంట గ్రామంలో వేకువజామున కొండచిలువ గ్రామస్థులను భయభ్రాంతులకు గురిచేసింది. వివరాలు : గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కలవపూడి రామకృష్ణ ఇంట్లో ఆరు బయట ఉన్న ఇంటి రేకులపై నాటుకోడిని 15 అడుగుల కొండచిలువ పట్టుకోవడం తో కోడి అరుపులతో ఇంట్లోవారు పరుగు పరుగున వచ్చి చూడగా వారికి కొండచిలువ కంటబడింది. గత కొన్ని రోజులుగా గ్రామంలో రాత్రుల్లో కోళ్లు మాయం అవుతుండడం ఇది దొంగలపనా లేక జంగుపిల్లి వచ్చి ఎత్తుకుపోతుందా అనే అనుమానం ఉండేది. జంగుపిల్లి అయితే కనీసం కోడి ఈకలు పరిసరాల్లో ఉండేటివి, ఇది ముమ్మాటికీ ఎవరో పక్కింటి దొంగ చేస్తున్న పనిగా అందరూ అనుకునేవారు. అయితే సోమవారం వేకువన కోళ్ళ ను మింగుతున్నది కొండచిలువా అని వారికి అప్పటికి తెలిసింది. సుమారు 15 అడుగులు పొడవు ఉంటుంది ఈ ప్రాంతంలో ఇప్పటివరకు అంత పొడవైన కొండచిలువ ను ప్రజలు చూడలేదు , ఆరుబయట చిన్నపిల్లలు ఆటలాడుకునేవారు దీంతో పెద్ద ప్రమాదం



తప్పిందని అందరూ ఊపిరి పీల్చుకున్నారు చివరకు గ్రామస్తులు కొండచిలువును చంపేశారు. దీనిపై అటవీ సిబ్బందికి ఎలాంటి సమాచారం అందలేదని డిఆర్ఓ కోటేశ్వరావు తెలిపారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నేత్రదానం



**కావలి మేజర్ న్యూస్:**కావలి పట్టణం, కచేరిమిట్టకు చెందిన అలహరి వెంకటేశ్వరరావు (84) వృద్ధాప్యంతో మరణించగా, కుటుంబసభ్యులు రెడ్ క్రాస్ సహకారంతో వారి నేత్రాలను దానం చేసారు. నెల్లూరు మోడరన్ కంటి ఆసుపత్రి సిబ్బంది కార్నియాలను సేకరించారు. ఈ సందర్భంగా నేత్రదాత కుమారుడు శ్రీధర్ మాట్లాడుతూ, తమ సమీపబంధువు, రెడ్ క్రాస్ రక్తకేంద్రం నిర్వహణ కమిటీ సభ్యులు డాక్టర్ నక్కా రేవంత్ కుమార్ ప్రేరణతో తమతండ్రి నేత్రాలను దానం చేశామని పేర్కొన్నారు.చనిపోయిన వారి నేత్రాలను కాటికి పంపకుండా కార్నియాలను దానం చేసి ఇద్దరు అంధులకు చూపు కల్పించడం తమకు ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నేత్రదాత వెంకటేశ్వరరావు కుటుంబసభ్యులు అలహరి ప్రమీలమ్మ, శ్రీధర్, గిరిధర్, విశ్రాంత ఉపాధ్యాయులు నక్కా సాయిరాం, డాక్టర్ రమ్య, మోడరన్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ప్రణాళికను ముందుకు తీసుకెళ్దాం

### - కోటంరెడ్డి సోదరులను కలిసిన చెన్నారెడ్డి, దుగ్గిశెట్టిలు.



**నెల్లూరు మేజర్ న్యూస్** జనసేన, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ప్రణాళికను ముందుకు తీసుకెళ్దామని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి జనసేన జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని ఎమ్మెల్యే కోటంరెడ్డి కార్యాలయంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆయన సోదరుడు కోటంరెడ్డి గిరిధన్‌రెడ్డిలను జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి, నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, రాష్ట్ర నాయకులు సుందరరా మిరెడ్డి, తదితరులు కలిశారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నెల్లూరు సిటీ , నెల్లూరు రూరల్‌లో చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. పలు రాజకీయ అంశాలపై వారి మధ్య చర్చ జరిగింది. పూర్వం , ప్రస్తుతం నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్ నియోజకవర్గాల రాజకీయ అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనం మదిలో నిలిచిన జగన్



ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్

**కోట మేజర్ న్యూస్** జనం మదిలో నిలిచిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కోట బిట్టు సచివాలయంలో సోమవారం ఆంధ్ర ప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేరిగా మురళి పాల్గొని ప్రసంగించారు. పేదలను అక్కున చేర్చుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమ సారథి, వారధి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. కోట బిట్ టు సచివాలయంలోనే ప్రత్యక్షంగా పరోక్షంగాను 11 కోట్ల రూపాయలు లబ్ధి చేకూరిందన్నారు. మండలంలో 40 కోట్ల రూపాయలు ప్రజలు వివిధ రూపాలలో లబ్ది పొందారన్నారు. అనంతరం సచివాలయం ఎదుట సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. వాలంటీర్లకు కిట్లు పంపిణీ చేసి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, సర్పంచ్ ఇండ్ల వెంకటరమణమ్మ, జె సి ఎస్ కన్వీనర్ షేక్ మొబిన్ భాష, ఎంపీడీవో భవాని ,ఎంఈఓ మస్తానయ్య ,పేర్నాటి కిరణ్ ,శివ, సచివాలయ సిబ్బంది ,వాలంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆకాశ దీపోత్సవ మహోత్సవం.





**విడవలూరు మేజర్ న్యూస్** మండలంలోని తుమ్మగుంటలో వెలసిన గురుస్వామి అయ్యప్ప క్షేత్రమునందు కార్తీక సోమవారం సందర్భంగా ఆకాశదీప మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గురుస్వామి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీకదీపం వెలిగించారు అనంతరం ఆలయ పై భాగంలో ఆకాశదీపాన్ని వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కార్యవర్గ సభ్యులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు

## గిరిలో వర్షం

**ఉదయగిరి మేజర్ న్యూస్**మెట్ట ప్రాంతమైన ఉదయగిరిలో సోమవారం సాయంత్రం వర్షం కురిసింది ఓ మాస్టారు వర్షం కొరవడంతో కాలువలు పొంగి పొల్లి వీధుల్లో చెత్తాచెదారంతో నిండిపోయాయి వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోయింది వాహనదారులు ప్రజలు ఇబ్బంది పడ్డారు ఈ వర్షంతో రవి ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలు ఎంత మేలు చేకూరింది

## కంప చెట్లు తొలగింపు



**ఉదయగిరి మేజర్ న్యూస్** ఉదయ పట్టణంలోని రజక వీధులు ఏపుగా ఇచ్చిందా పెరిగివున్న కంపచెట్లను సోమవారం ఎక్స్ కరివేటర్తో తొలగించారు ఈ ప్రాంతంలో కంప చెట్లు ఏపుగా పెరిగి విషపురుగులకు నిలయంగా మారింది తొలగించాలని జడ్పీ కోఆప్షన్ సభ్యులు దృష్టికి తీసుకువెళ్లారు స్పందించిన ఆయన కంపచెట్లు తొలగింపు చర్యలు చేపట్టారు మండల పరిషత్ ఉపాధ్యక్షు లు మట్ల శాంతికి సూచించడంతో ఆమె సొంత నిధులతో చెట్ల తొలగింపు శ్రీకారం పెట్టారు. దీంతో ఆ ప్రాంత వాసులు వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మట్ల లక్ష్మయ్య కరీం తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే బొల్లినేని అసభ్యకరంగా పోస్టు పెట్టడం హేకరమైన చర్య పోట్లురి శ్రీనివాసులు

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు టిడిపి లీగల్ అడ్వైజర్ పోట్లూరు శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ, ప్రస్తుత ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొల్లినేనివెంకట రామారావును సీతారాంపురం వైఎస్ఆర్సిపి సర్పంచ్ చింతమరెడ్డి సుబ్బారెడ్డి వాట్సాప్ లో అసభ్యకరమైన పోస్టులు పెట్టి దూషించడం హేకరమైన చర్యని ఒక ప్రకటనలో తెలిపారు.బొల్లినేనివెంకట రామారావు అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడ కూడా నియోజకవర్గంలో ఎవరిని దూషించినట్లుకానీ కక్షపూరితమైన చర్యలు పాల్పడినట్లు దాఖలాలు లేవని, నైతిక విలువలతో రాజకీయం చేశారని అటువంటివారిని ఈ రకంగా అసభ్యకరమైన పోస్టులు పెట్టి దూషించడం సరైన పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. వీటిపై ఇప్పటికే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## ఏరిస్ ఆగ్రో ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు..



**పొదలకూరు మేజర్ న్యూస్..**ప్రముఖ ఫర్టిలైజర్ సంస్థ ఏరిస్ ఆగ్రో 54 వ వార్షికోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లా, చేజర్ల మండలం, దొరువుపాడు గ్రామంలో స్థానిక రైతులకు ఉచితంగా అవగాహన సదస్సు నిర్వహించారు. సంస్థ వారి 82 రకాల సూక్ష్మ పోషక రసాయన పదార్దాల ఉత్పత్తులను రైతులకు డెమో విధానంలో చూపించారు. వీటిని వాడడం ద్వారా భూమి సారవంతమవుతుందని రైతులకు వివరించారు. తద్వారా అధిక దిగుబడులు ఎలా పొందవచ్చో వివరించారు. పలువురు రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరీస్ ఆగ్రో సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ జయ ప్రదీప్ సుబ్రమణ్యన్, బాలా గ్రూప్ అధినేత ఎన్ వి రత్తయ్య, ఆర్ఎంపీఎల్ రీజనల్ మేనేజర్ ఎన్ వి వేణు మాధవ్, బి సుందర రాజు, పి వెంకటేశ్వర రావు, సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# పేదలు ఆర్థికంగా ఎదగడమే వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యం




కొడవలూరు దామోదర్ రెడ్డి

**వాకాడు మేజర్ న్యూస్** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆర్థికంగా పేదలు అభివృద్ధి ఎదగడమే జగనన్న లక్ష్యం అని వాకాడు సొసైటీ అధ్యక్షులు కొడవలూరు దామోదర్ రెడ్డి అన్నారు.గురువారం వాకాడు మండలం కొండూరు గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం జరిగింది. తూపిలి గ్రామము లోని వైఎస్ఆర్సిపి జెండాను నాయకులు ఆవిష్కరించారు.అనంతరం సచివాలయంలో సంక్షేమ పథకాల డిస్ప్లేను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో పేద, బడుగు,బలహీన వర్గాల మహిళ లకు అకౌంట్లో జగనన్న అమ్మ ఒడి, చేయూత తదితర పథకం ద్వారా ఇప్పటివరకు నగదును ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జమ చేస్తున్నారన్నారు. అదేవిధంగా రైతు భరోసా ద్వారా రైతులకు అండగా ఉన్నారన్నారు, తన తండ్రి ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఎన్నో మంచి పథకాలు పేదలకు అందించారని, అంతకుమించి తండ్రి తగ్గా తనయుడుగా పేదలకు సంక్షేమ పథకాలు జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారన్నారు.గతంలో నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, వైయస్ రాజశేఖర్ రెడ్డిలు ఈ ప్రాంతానికి స్వర్ణముఖి బ్యారేజ్ ద్వారా సాగునీరు తాగునీరు అందించారన్నారు.గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం లో ఈ ప్రాంతాలను పట్టించుకున్న నాధుడులేరన్నార.ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాల్సిన అవసరం వచ్చిందన్నారు.వికలాంగులకు, వృద్ధులకు,వీడోలకు,ఒంటరి మహిళలకు ప్రతి నెల ఒకటో తారీఖున పింఛను అందజేస్తున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమే అన్నారు.తెలుగుదేశం పార్టీ ఈ ప్రాంతానికి చేసింది ఏమీ లేదని విమర్చించారు,రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఆలోచించి ఆర్థికంగా ఎదుగుతున్న పేద బడుకు బలహీన మైనార్టీ వర్గాలు ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీకి ఓట్లు వేసి మరోసారి జగనన్న ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు,నాడు నేడు కార్యక్రమం ద్వారా మనబడి ని రూపురేఖలు మార్చి కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ మనబడి పాఠశాలలో విద్యను అందించే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చర్యలు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్ శేఖర్ రెడ్డి,వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి,జడ్పిటిసి సభ్యులు రౌతు రామకృష్ణ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సర్పంచ్ దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి,తిరుపతి జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి,జెసిఎస్ కన్వీనర్ సుధాకర్ నాయుడు,మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెంకట రమణయ్య,నిర్మల,సర్పంచులు శంకరమ్మ, అనిల్ రెడ్డి, సిద్ధారెడ్డి మధుసూదన్ రెడ్డి, పుల్లమ్మ,ఎంపీటీసీ కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ వెంకటరత్నం,నాయకులు సన్నరెడ్డి చంద్రభూషణ్ రెడ్డి,రామచంద్రారెడ్డి,ఏఎంసి డైరెక్టర్ జనార్దన్ రెడ్డి,రవి శేఖర్ రెడ్డి,మహేంద్ర,పెళ్లూరు కోటేశ్వర్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నెలవల జన్మదిన వేడుకలు.

## శుభాకాంక్షలు తెలపడానికి పోటెత్తిన అభిమానులు.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):**సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎంపీ, మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం జన్మదిన సందర్భంగా ఆదివారంనాడు ఆయన నివాసం నందు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు అభిమానులు మరియు ప్రజలు భారీగా పాల్గొని శాలువాలు కప్పి గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ రాబోవు 2024 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగాను, మీరు ఎమ్మెల్యేగా గెలవాలని అలాగే నిండు నూరేళ్లు ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో మీ దంపతులు సుఖంగా ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాము. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట టిడిపి



నాయకులు ఆకుతోట రమేష్, దొరవారిసత్రం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వేమసాని శ్రీనివాసులు నాయుడు, నాయుడుపేట పట్టణ తెలియజేసిన యువ నాయకుడు గూడూరు సుధీర్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవదానం సుధీర్, ఎస్సీ సెల్ నాయకులు పెంచలయ్య మరియు కానూరు సుధాకర్, పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, యాదవ్ ప్రసాద్, చక్రపాణి, పురుషోత్తం రాజు, శ్రీనివాసులు ముత్యాలయ్య వారి పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల ఆగడాలు అరికట్టండి.

## సి.ఐ.టి.యు డిమాండ్.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):**తిరుపతి జిల్లా ఆటో డ్రైవర్స్ జనరల్ బాడీ సమావేశంనాయుడుపేట వేదనపర్తి సుందర్ రామిరెడ్డి భవన్ సి.ఐ.టి.యు కార్యాలయంలో ఆటో యూనియన్ జిల్లా సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.వి.రమణయ్య, తంజావూరు మురళి, మాట్లాడుతూ ఆటో కార్మికులను నిలువు దోపిడీకి గురి చేస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్ ల లైసెన్సులు ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, ఇతర రాష్ట్రాల్లో మాదిరిగ ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటో కార్మికులకు బ్యాంకుల ద్వారా అతి తక్కువ వడ్డీతో ఆటోలు మంజూరు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వము ఇస్తున్న వాహన మిత్ర లైసెన్స్ కలిగిన ప్రతి ఆటో డ్రైవర్లకు వర్తింపచేయాలని, ప్రతి డ్రైవర్ కు రెండు సెంట్లు భూమి ఇచ్చి గట్టి ఇల్లు నిర్మించి




ఇవ్వాలని, అలాగే ఆటో కార్మికులు, ఆటో నడుపుతున్నప్పుడు బండి సంబంధించిన అన్ని పత్రాలు మరియు కాకి చొక్కా వేసుకొని ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలని, వారు తెలియజేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ముకుంద, ఆటో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కె.లక్ష్మయ్య, కార్యదర్శి జి.రాజా, బి. రమేష్, జిల్లా కమిటీ సభ్యులు పి జనార్ధన్ బి. వెంకటరమణ, కె.చంద్ర, రమేష్ ఆటో కార్మికులు మొదలగువారు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు

**ఓజిలి సూర్య మేజర్ న్యూస్**మాజీ ఎంపీ,సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు సోమవారం నాయుడుపేట లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నెలవల సుబ్రహ్మణ్యం కు శాలువాలు కప్పి,పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు, మాజీ ఎంపీటీసీ సర్పంచి పాడి వెంకటసుబ్బయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు తిరుపతి జిల్లా మైనార్టీ విభాగం ఎస్కే ఖలీల్ , ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్ , మాచవరం ప్రభాకర్ నాయుడు లు మాట్లాడుతూ నెలవల సుబ్రహ్మణ్యం ఆయురారోగ్యాలతో ఉంటూ, మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు.అనంతరం ఆయన భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఓజిలి మండలం తెలుగుదేశం సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రాజు , మానమాల శ్రీనివాసులు రెడ్డి, జై చంద్రారెడ్డి, ఉదయ్ , కోటి, వెంకటేశ్వర నాయుడు, పున్నేపల్లి శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు

## నెలవల జన్మదిన వేడుకల్లో తెలుగు తమ్ముళ్లు



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**మాజీ ఎంపీ,సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు సోమవారం నాయుడుపేట లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పెళ్లకూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నెలవల సుబ్రహ్మణ్యం కు శాలువాలు కప్పి,పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మండల అధ్యక్షులు సంచి,మాజీ వేలూరు రమణయ్య, నాయకులు నూతల పాటి ప్రసాద్ నాయుడు, దామెర ప్రసాద్ నాయుడు, తాళ్ల యుగంధర్, హరి నాయుడు ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు.అనంతరం ఆయన భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు.

## మన్నవ శ్రీ నిత్య పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు.



**కావలి మేజర్ న్యూస్ :** కావలిపట్టణము తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర మనవరాలు శ్రీ నిత్య అమెరికా వర్జినియా బీచ్ లో నివాసము ఉంటున్నారు. మన్నవ మనవరాలు శ్రీ నిత్య పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం పేదలకు అన్నదానము మరియు వస్త్ర దానము చేయుచున్నారు. అదే విధముగా ఈ సంవత్సరం సోమవారం సాయంత్రం శ్రీ నిత్య పుట్టినరోజు సందర్భంగా పలువురు ఆమెకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారి తాతగారైన తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర సాయంకాలం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆవరణంలో ఉన్న ఫర్నిచర్ షాప్ దగ్గర పలువురి అభిమానులు కార్యకర్తల నాయకుల మధ్యన కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అక్కడకి వచ్చిన పేదలకు ,వృద్ధులకు, అన్నదానము మరియు పేదలకుదుప్పట్లు పంపిణీ చేశారు. ఈ ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కావలి ఇంచార్జ్ మలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ వార్డు కౌన్సిలర్స్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మహేష్ ఆచారి కుటుంబానికి అండగా ఉంటాం స్వర్ణకారుల సంఘం.



**కావలి మేజర్ న్యూస్:** ఇటీవల అనారోగ్యంతో ఆచారి కుటుంబానికి చెందిన మహేష్ మరణించినారు. విషయం తెలుసుకున్న కావలి పట్టణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు పుత్తూరు నాగాచారి ఆధ్వర్యంలో 1,05000 ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా సోమవారం ఆయన నివాసం నగదును అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నాగాచారి మాట్లాడుతూ, ఆరోగ్యం సరిలేక ఇటీవల మరణించిన మహేష్ ఆచారి కుటుంబానికి కావలి స్వర్ణకారులు ఎప్పుడు అండగా ఉంటారని ఆయన తెలిపారు. స్వర్ణకారులకు ఎలాంటి కష్టం వచ్చినా తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘ ప్రధాన కార్యదర్శి వెంకట్ ఆచారి ఆచారి కోశాధికారి, సహాయ కార్యదర్శి మునికుమార్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలన సీఎం జగన్‌తోనే సాధ్యం






**జడ్పీటిసి సభ్యులు కట్టా జ్యోతి రెడ్డి**

**నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి**

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** రాష్ట్రంలో సంక్షేమ పాలన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని నాయుడుపేట జడ్పీటిసి సభ్యులు కట్టా జ్యోతి రెడ్డి, నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి లు అన్నారు. సోమవారం నాయుడుపేట మండలంలోని మేనకూరు సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సిఎం జగన్ రాష్ట్ర ప్రజల సంక్షేమం,అభివృద్ధే ధ్యేయంగా విద్య,ఆరోగ్యం, సంక్షేమ పథకాలతో పేదల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా ఇచ్చిన హామీలను అమలు చేసి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళుతూ, బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారని అన్నారు.ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీలను అక్కున చేర్చుకుని వారి అభ్యున్నతికి చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారన్నారు.బడుగు, బలహీన వర్గాలను ఓటుబ్యాంకు రాజకీయాలకు పరిమితం చేసిన చంద్రబాబు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి బడుగు,బలహీన వర్గాలను విస్మరించారని విమర్శించారు.సామాజిక సాధికారతే ధ్యేయంగా అన్ని వర్గాలకు న్యాయం చేసి, రాజకీయ నిర్ణయాత్మక శక్తిగా బడుగులకు అవకాశం కల్పించి,రెండేళ్ల కోవిడ్ సంక్షోభాన్ని అధిగమించి, ఆర్థికంగా,ఆరోగ్యంగా భద్రతను,నమ్మకాన్ని కల్పించి మైనారిటీల అభివృద్ధికి కట్టుబడి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు.నాడు%--% నేడుతో విద్యారంగంలో,సురక్ష ద్వారా వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి 96 శాతం కుటుంబాలకు ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తూ,అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి పార్టీలకతీతంగా జగనన్న అమ్మ ఒడి,వసతి దీవెన,విద్యాదీవెన,వైఎస్సార్ రైతు భరోసా,సున్నావడ్డీ,ఉచిత పంటల బీమా,ఫించన్ కానుక, చేయూత,ఆసరా,నేతన్న నేస్తం, జగనన్న చేదోడు,కళ్యాణమస్తు, షాదీతోఫా,జగనన్న తోడు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత వైకాపా ప్రభుత్వానిదేనని వివరించారు. అంతకుముందు వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులర్పించి,పార్టీ జెండాను ఆవిష్కరించి,గడప గడపకు వెళ్లి,ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు.2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మేనకూరు సర్పంచ్ సురేష్ పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# సీఎం జగన్మోహన్ రెడ్డి మాటే శిరోధారం .

**వైకాపా సిద్ధాంతాలు,జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేయడమే లక్ష్యం.**

**తస్మదీయులతో పాటు అసమ్మతి నేతలకూ ప్రాధాన్యతే స్వచ్ఛమైన రాజకీయం.**

**మా పనులకు పెద్దాయన ఉన్నారు.పార్టీలో అనిచ్చితి ఉండకూడదు.**

**మండలానికో అసమ్మతినేత ఉన్నా సరిదిద్దుకోలేనంత అహం రాజకీయాలలో సరికాదు.**

**వైకాపా రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి కామెంట్స్.**



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** వైకాపా అత్యధిక మెజారిటీ ఓట్ల సాధించి రాష్ట్రంలోనేరెండవ స్థానంలో నిలిచిన ఉమ్మడి నెల్లూరు జిల్లా,ప్రస్తుత తిరుపతి జిల్లా సూళ్లూరు పేట రాజకీయాలు ప్రస్తుతం రసవత్తరంగా మారాయి. నియోజకవర్గంలోని ఆయా మండలాలలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు చర్చనీయాంశమయ్యాయి.సూళ్లూరుపేట ఎమ్మెల్యేగా కిలివేటి సంజీవయ్య 2024 ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించి మంత్రి పదవి సాధించాలన్న ఆశావహులు ఒకవైపు,ఏకపక్ష ధోరణితో నియోజకవర్గంలోని ప్రతి మండలంలో అసమ్మతి నేతల తలపోటు రాజకీయాలతో ఎన్నికలు సమీపిస్తున్న వేళ మారుతున్న సమీకరణల నేపథ్యంలో ఎమ్మెల్యే అభ్యర్థిత్వం మారే అవకాశం ఉందన్న ప్రచారం మరోవైపు ప్రస్తుతం చర్చనీయాంశమైంది.ఈ నేపథ్యంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డిని సోమవారం కలిసిన మేజర్ న్యూస్ తో పలు హాట్ కామెంట్స్ చేశారు.కిలివేటి సంజీవయ్య 2009 ఎన్నికల్లో విజయం సాధించి ప్రతిపక్షంలో ఉన్నా వైకాపా నాయకులు,కార్యకర్తలకు కొండంత అండగా ఉండి ప్రజా రంజక పాలన కొనసాగించి 2014 ఎన్నికల్లో రాష్ట్రంలోనే మెజారిటీలో రెండవ స్థానంలో నిలిచి సత్తా చాటుకున్నారు.అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత వైకాపా ఆవిర్భావం నుండి పార్టీకి వెన్నుముకల పని చేసిన వారిని విస్మరించి వలసవాదులకు మాత్రమే ప్రాధాన్యత కల్పిస్తుండడాన్ని కట్టా సుధాకర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ప్రతి మండలంలోనూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ వారిని విస్మరించారన్నారు.పాత వాసనలు పోనీ వలసవాదులతో అన్ని విషయాల్లో పార్టీనే నమ్ముకున్న వారిని ఇబ్బందులు పెట్టి, అన్యాయం చేశారన్నారు. తనకు తనను నమ్ముకున్న వారికి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అండదండలుండాయన్న కట్టా సుధాకర్ రెడ్డి తానేనాడు అవసరాల కోసం సీఎం క్యాంప్ ఆఫీసుకు వెళ్లలేదని గుర్తు చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయగల శక్తి సామర్థ్యాలు తనకు లేవన్న ఆయన సర్వేల ఆధారంగా అధినేత జగన్మోహన్ రెడ్డి నిర్ణయమే శాసనమన్నారు.ఓ మండలంలో 12 పంచాయతీలను తెలుగుదేశం పార్టీకి కట్టబెట్టినా తన పరిధిలోని పంచాయతీలలో వైకాపా అప విజయానికి కారకులెవరు. పసలేని నాయకులు,ధనవంతులను వెంటబెట్టుకు వెళ్లి ఎమ్మెల్యే టికెట్ కోసం అభ్యర్థించడంపై నియోజకవర్గంలో జరుగుతున్న చర్చోపచర్చలు రాజకీయ అనిశ్చితికి ఆస్కారం ఉండే అవకాశం ఉందన్నారు. పంచాయితీలు గెలిపించుకోలేని నాయకులు ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని వెళ్లడం విడ్డూరంగా ఉందన్నారు.2024 ఎన్నికల్లో సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా జగన్మోహన్ రెడ్డి ఎవరిని ప్రకటించినా వారి విజయానికి కట్టుబడి పని చేస్తానన్నారు. జగన్మోహన్ రెడ్డి మాటే శాసనం, వైకాపా సిద్ధాంతాలు,జగన్మోహన్ రెడ్డి ఆశయాలేలక్ష్యంగా పనిచేస్తానన్నారు.ఇద్దరితో నియోజకవర్గాన్ని శాసించాలనుకోవటం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించిన ఆయన మేనకూర్లో కట్టా సుధాకర్ రెడ్డి. నాయుడుపేటలో 786 రఫీ. దొరవారి సత్రంలో ముచ్చుకాయల రామ్మోహన్ రెడ్డి. సూళ్లూరుపేటలో దబ్బల శ్రీమంత రెడ్డి. తడలో మత్స్యకారులు ప్రతి మండలంలో అసమ్మతి నేతలతో ఏర్పడ్డ సమన్వయ లోపంతో నియోజకవర్గంలో ఎలా గెలుస్తారని ప్రశ్నించారు. వైకాపా రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యపై చేసిన కామెంట్స్ రానున్న ఎన్నికల్లో ఏ విధమైన ప్రభావం చూపుతోందో వేచి చూడాల్సి ఉంది. నియోజకవర్గంలోని అసమ్మతి నాయకులందరినీ కూర్చోపెట్టి వారి అసమతిని తెలుసుకొని అందరినీ కలుపుకొని ఆ తరువాత ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి నాకు టికెట్ ఇవ్వాలని కోరడంలో న్యాయం ఉంటుంది కానీ ఏ ఇద్దరితో నియోజకవర్గాన్ని నడిపించాలని భావించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

## హమాలిలు,ట్రాన్స్పోర్ట్ చార్జీలను ఇచ్చే ఆలోచన ప్రభుత్వం కి లేదా

**-డీసీఎంఎస్ కి వచ్చిన 2 కోట్లు ఎమైపోయాయి**

**-రైతుల గోడు ప్రసన్నకు పట్టదా**



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** రైతాంగానికి గత రెండు సంవతసరాలుగా రైతులకు రావలసిన హమాలీ,ట్రాన్స్పోర్ట్ చార్జీల గురుంచి 19-10-23 సమాచార హక్కు చట్టం ద్వారా జిల్లా మేనేజర్ సివిల్ సప్లయ్ కార్యాలయం డి.ఎస్.వో ని అడిగినాము అందుకుగాను వారు 19-11-23 లేఖ.నెం.పి.అడ్మిన్.ఏ3 సి హెచ్/1/2023 ప్రకారం మాకు సమాచారం ఇచ్చిన ప్రకారం 2021 మరియు 2022 సంవత్సరం కి ధాన్యం సేకరణకు సంబంధించి ట్రాన్స్పోర్ట్ చార్జీల గురుంచి అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారు ఆర్ బికె వివిఎ వారిచే వెరిఫికేషన్ జరుగుతుంది ఆ రిపోర్ట్ వచ్చిన తరువాత రైతులకు ఎంత బకాయిలు ఉన్నాయి అనేది నిర్ధారణ అవుతుంది అని తెలిపారు.ఈ నిర్ధారణ ఎప్పటి జరుగుతుందో అని రైతులు దేవుడికి పూజలు చేస్తున్నారు అంటే ఈ నిర్ధారణ ఎంత నిర్లక్ష్యంగా ఉందో తమరు అర్దం చేసుకోగలరు అని మనవి చేశారు.హమాలీల బకాయిల గురుంచి డిసిఎంఎస్ వారికి 2022 సంవత్సరము కు కమిషన్ చార్జీలు విడుదల చేసినాము ఖరీఫ్ సీజన్ కు గాను 74,37,520 రూపాయలు ,రబీ సీజన్ కు 1,39,45,930 రూపాయలు చెల్లించడం జరిగినది అని పై లేఖ లో తెలియ చేసి ఉన్నారు అందులోనే ధాన్యం సేకరణ సంబంధించి డీసీఎంఎస్ వారి ఖాతాలో జమ అయిన కమిషన్ చార్జీల నుంచి ముందుగా హమాలీల చార్జీల చెల్లించమని కూడా ఆదేశాలు జారీ చేసినా ఇంతవరకు ఎవరికి ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా రైతులను మోసం చేస్తున్నారని తెలిపారుస్టేట్ సివిల్ సప్లయ్ కార్యాలయం ఎం.డీ పైమొత్తాన్ని విడుదల చేస్తూ డి.ఎస్.వో కి మరియు డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ కి విడుదల చేసిన లేఖ నెంఎంకెటీజీ పిఏడిడివై/1/2021/2022 పైన తెలిపిన ఇరువురికి ఈ నెంబర్ కలిగిన లెటర్ ద్వారా క్వింటాలు ధాన్యానికి 25 రూపాయలు లెక్కన హమాలీ చార్జీలు ముందుగా చెల్లించవలనని అక్విటెన్స్ లు తమకి పంపిన యెడల మీకు ఇవ్వవలసిన బ్యాలెన్స్ తిరిగి ఇస్తామని స్పష్టంగా ఆదేశాలు జారీ చేసి యున్నవి కానీ డీసీఎంఎస్ వారు నుండి ఎటువంటి అక్విటేన్స్ లు పంపని కారణంగా 14-9-23 న సివిల్ సప్లయ్ డీఎం వారి నుంచి డి.ఎస్.వో నుంచి డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ కి ఎందుకు పంపలేదు అని రిమైండర్ పంపినారు,అయినా ఎటువంటి స్పందనా లేదు ఎటువంటి చెల్లింపులు రైతులకు చేయలేదు అని తెలిపారువ కలెక్టర్ స్పందించి డీసీఎంఎస్ కు విడుదల చేసిన హమాలిల చార్జీలు వెంటనే రైతులకు ఇప్పించ వలసినదిగా మరియు ట్రాన్స్పోర్ట్ చార్జీలను కూడా వెంటనే రైతులకు ఇప్పించ వలసినదిగా కోరుతున్నాము అని తెలిపారు.రైతుల కోసం టిడిపి నాయకులు పోరాటం చేస్తుంటే పగటి వేషగాళ్లు అని ఎద్దేవా చేసే ప్రసన్న కుమార్ రెడ్డి ఎందుకు డీసీఎంఎస్ లో 2 కోట్ల రైతులకు రావలసిన నిధులు మాయం అయిపోతే పట్టించుకోలేదని అడుగుతున్నాం అని ప్రశ్నించారు. పగటి వేషగాల్లు వలన ప్రజలకు ఆనందం కలుగుతుంది కానీ ప్రజాధనం దోపిడీ కాదు అని తెలుపుతూ మాఫియాల అవతారం ఎత్తిన వైకాపా నాయకులతోనే అసలైన నష్టం అని తెలుపుతూ పైట వేషాలు వేసే సంచార జాతులు బిసిలు,గిరిజనులు అని ఆవర్గాల మీద ప్రసన్నకు ఉన్న చిన్న చూపు ఈ పదాలు వాడడంలో అర్దం అవుతుంది అని తెలిపారుజాయింట్ కలెక్టర్ కుర్మానంద్ వెంటనే సివిల్ సప్లయ్ డి.ఎం. ని పిలిచి వెంటనే సమస్య పరిష్కారం చేయగలరు అని ఆదేశాలు జారీ చేశారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య రైతు నాయకులు మాతురు శ్రీనివాసులు రెడ్డి,కేతు వెంకట రవణా రెడ్డి,కోవూరు మండల పార్టీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి,మండల ప్రధాకార్యదర్శి యద్దలపూడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు